BHARATH SAMACHAR DIGITAL

30, డిసెంబర్ 2025, మంగళవారం భారత్ సమాచార్

సీఐటీయూ మహాసభలను జయప్రదం చేయాలి



భారత్ సమాచార్, కర్నూలు జిల్లా: ఈ నెల 31 నుంచి జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో నిర్వహించనున్న సీఐటీయూ 18వ అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా నాయకులు కె. ప్రభాకర్, హుస్సేనయ్య పిలుపునిచ్చారు. మహాసభల సన్నాహకంగా చేపట్టిన జీపు జాత సోమవారం గోనెగండ్లకు చేరుకుని వైఎస్ఆర్ సర్కిల్‌లో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న కార్మిక, ఉద్యోగ, రైతు వ్యతిరేక విధానాలను ఎండగట్టి, కార్మికుల సమస్యలపై భవిష్యత్ కార్యాచరణను ఈ మహాసభల్లో రూపొందిస్తామని తెలిపారు. కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలనే దిశగా ఉద్యమాలకు పిలుపు ఇస్తామని పేర్కొన్నారు. జనవరి 4న నిర్వహించే బహిరంగ సభకు వేలాదిగా తరలివచ్చి కార్మికుల ఐక్యతను చాటాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోపాల్, మోహన్, నబి రసూల్, వేణు తదితరులు పాల్గొన్నారు.

© 2025 Bharath Samachar